# రాశి ఫలితాలు -చేయవలసిన పరిష్కారాలు

## 1. మేష రాశి

**(అశ్విని 1,2 ,3,4; భరణి 1,2,3,4 ; కృత్తిక 1 వ పాదం)**

కేంద్రంలో, చంద్ర యోగం ఉన్నా, జాతకంలో, భాగ్యస్థానంలో శని లేదా పాప గ్రహాల వలన శ్రీ ధన లక్ష్మి కటాక్షం కోసం చేసే ప్రయత్నాలు అన్నీ వ్యర్ధమవుతుంటాయి. వీరి కోరికలు నెరవేరి విజయం సాధించాలంటే దీపావళి 3 రాత్రులు ఉపవసించి (పగలు ఆహారం తీసుకోవచ్చును) శ్రీ ధన లక్ష్మి యోగం కోసం శ్రీ మహా లక్ష్మి హోమం చేయించుకొని, 108 మొదటి రోజు, రెండవ రోజు 216, 3 వ రోజు 324 వత్తులు వేసి విప్ప నూనె దీపం వెలిగిస్తే, మీకు మహత్తర శక్తి కలుగుతుంది. ఈ దీప యోగం, సమస్త దోష నివారణలు చేస్తుంది. శ్రీ ధన యోగము, శ్రీ లక్ష్మి దేవి కృప వలన సిద్ధించవచ్చును.

## 2. వృషభ రాశి

**(కృత్తిక 2,3,4 ; రోహిణి 1,2,3,4 ; మృగశిర 1,2 పాదాలు)**

ఈ సం. అంతా శని వారం 1 పూటే ఆహారం తీసుకోవాలి. పండ్లు, పాలతో ఉపవాస దీక్ష. ఈ సంవత్సరము బాగుంది కానీ, కోపం, అసహనం ఎంత తగ్గితే మీకే అంత మేలు జరుగుతుంది. పనులన్నీ, మీకు ఈ సంవత్సరం అంతా ఆలస్యమే. ధనం ఎంతో వస్తుంది. ఖర్చు చాలా అధికంగా ఉంది. ధన లక్ష్మిని కొంత నిలుపు చేయాలంటే, 3 రోజులు సాయంకాలంలో శ్రీ ధన లక్ష్మి దేవి హోమం 3 రోజులు పాటు సాయంకాలం చేసే హోమాల వలన శ్రీ లక్ష్మి యోగం కలుగవచ్చును. అది మీ అదృష్టం మీద ఆధారపడి ఉంటుంది.

## 3. మిధున రాశి

**(మృగశిర 3,4 పాదాలు ; ఆరుద్ర 1,2,3,4; పునర్వసు 1,2,3 పాదాలు)**

బుధ, గురు కేంద్రాలలో కేంద్రాధిపతి దోషం ఉంటే, మిధున రాశి వారికి దీర్ఘ కాల అనారోగ్యం కలుగుతుంది. ఎప్పుడు చంద్రుణ్ణి శుభ గ్రహాలు వీక్షించాలి. లేదా 2 వ లాభ స్థానాల్లో, శుభ గ్రహాలుండాలి. దీనికి లగ్నంలో, ఈ పై గ్రహ స్థితి వల్ల మాత్రమే, ఫలితం మంచిగా కలుగుతుంది. అలాంటి ఫలితం కలగాలంటే, దీపావళి 3 రోజులు రాత్రి ఉపవాసముండి, మీకున్న సర్వ బాధలు, దోషాలు, కష్టాలు తొలగుటకు, శ్రీ ధన లక్ష్మి హోమాలు, 3 దినాలు మరియు 3 రోజుల దీపాలు వెలిగిస్తే, విప్ప నూనె తో వెలిగించే మహా శక్తి వంతమైన దీపాలు మీ జీవితంలో, చీకటి ఎంతో తొలగించి వెలుగునిస్తాయి. సాయంకాల శ్రీ ధన లక్ష్మి హోమం ధన యోగమిస్తుంది.

## 4. కర్కాటక రాశి

**(పునర్వసు 4వ పాదం; పుష్యమి 1,2,3,4; ఆశ్లేష 1,2,3,4) -కుజ దోషం లేదు**

## 5. సింహ రాశి

**(మఖ 1, 2,3,4; పుబ్బ 1,2,3,4; ఉత్తర 1 వ పాదం)-కుజ దోషం లేదు**

ఈ రెండు రాసులవారు ధన యోగం కోసం శ్రీ లక్ష్మీ హోమం చేసుకోవచ్చును మరియు దీపావళి నాడు 3 రోజులు దీపాలు పెట్టడము, శ్రీ లక్ష్మీ హోమం వలన, పునర్వసు, పుష్యమికి, ఆశ్లేష, మఖ, ఉత్తర, పుబ్బ నక్షత్రాల వారికి మిక్కిలి శుభదాయకము. సమస్త జీవనములో, సర్వ బాధలకు ఉపశాంతి కలిగి శ్రీ మహాలక్ష్మి కృప వలన విశేష ధన యోగము కలుగవచ్చును.

## 6. కన్యా రాశి

**(ఉత్తర 2,3,4; హస్త 1,2,3,4; చిత్త 1,2 పాదాలు)**

కన్యా రాశి వారు ధనవంతులు కావాలంటే బుధుడు 2,3,5,9 లేక లాభ స్థానంలో ఉండాలి. ఈ స్థానాలు శుభ గ్రహాలు చూడాలి. వీటికి కేంద్రాధిపతి దోషం ఉండకూడదు. ఇటువంటి గ్రహ యోగం కొరకు, కన్యా రాశి వారు దీపావళి 3 రోజులు ఉపవశించి, శ్రీ ధన లక్ష్మీ దేవిని సేవించి శ్రీ ధన లక్ష్మీ హోమములు దీపముల వత్తులు 108 అన్నీ కలిపి, ఒక్క వత్తిగా చేసి నేయి వలె గడ్డకట్టినట్లుండే విప్ప నేయి లో ముంచి, నానబెట్టి దానిని దీపావళి 3 రోజులు వెలిగించాలి. దీని వలన ఎంత అమోఘ ఫలితాలు కలుగుతాయో చెప్పలేము. తీవ్ర దారిద్ర్య బాధలు చాలా వరకు తగ్గుతాయి. over night కోటీశ్వరులు అవుతారని చెప్పలేదు కానీ మానసిక బాధలు తగ్గి ధనం కొంతయినా చేతికి రావటం క్రమంగా జరుగుతుంది. దీపాలు వెలిగిస్తే, దోషాలు నశించడం ఖచ్చితం. ధనం వచ్చేది మీ పూర్వ జన్మ కర్మల మీద ఆధారపడి ఉంది. అంతేగానీ మరీ ఎగ్జాజరేటేడ్ గ ఆలోచించకండి. ధనవంతులు కావాలంటే, ఏ ప్రయత్నమూ లేకుండా ఎలా వస్తుంది. భక్తి తో దీపాలు పెడతాము. పూజలు, ఉపవాసాలు అన్నీ చేస్తాము. దేనికయినా, దైవానుగ్రహము ప్రధానము. ఇది ఎప్పుడూ మరువరాదు. చాలా మంది నక్షత్రాలు రాసి పంపారు. కానీ అవి వారి జన్మ దినం తేదికి, పుట్టిన టైం కు సరిగా కుదరటమే లేదు. కొన్ని చూస్తే, మీరిచ్చిన నక్షత్రాలు తప్పుగా వచ్చాయి.

## 7. తులా రాశి

**(చిత్త 3,4 పాదాలు , స్వాతి 1,2,3,4; విశాఖ 1,2,3)**

1. లగ్నంలో శుక్రుడు బలంగా ఉండాలి. శుభ గ్రహాలు శుభ స్థానాలు చూడాలి.

చూడబడుతూ ఉండాలి. ఈ శుభ గ్రహాలు లగ్నమును సైతం చూడాలి. అపుడే వీరికి ఆరోగ్యవంతమైన, శుభ ప్రదమైన జీవితం లభిస్తుంది.

2. లగ్నములో ఉన్న కుజుడిని బలంగా ఉండినట్టి, శుభ గ్రహాల చూపబడుతూ ఉండాలి. ఈ గ్రహ యోగం లోనే, వీరికి మంచి జీవిత భాగస్వామి లభించి, వీరి జీవితం సుఖమయం అవుతుంది. అలా కానిచో, వీరి గృహస్థ జీవనం దుఃఖ భంజనం అవుతుంది.

3. లగ్నంలో బలంగా ఉన్న శనిని శుభ గ్రహాలు చూస్తుండాలి. లేదా పంచమ స్థానంలో శుభ గ్రహాలు ఉండాలి. ఇటువంటి యోగం ఉంటేనే, సత్సంతానం కలగాలనే, తులా రాశి వారి కల సాకారమవుతుంది. గ్రహ స్థితి ఇందుకు వ్యతిరేకంగా ఉంటే, వారి స్వప్నం ఫలించక, వేదనకు గురి అవుతారు. ఇలాగే, ముందు 1. గృహస్థ జీవితం 2. సంతానం ఇవి బాగుంటేనే, వ్యాపారం, అన్నీ శాంతిగా సాగుతాయి. ముందు మనసుకు శాంతే లేనపుడు, ఇక ధన సంపాదన ఎలా సాధ్యమవుతుంది.3 రోజులు దీపావళి కి రాత్రి సమయంలో ఉపవాస దీక్ష వహించి, శ్రీ ధన లక్ష్మీ హోమము శాస్త్రోక్త రీతిలో చేసుకొని విప్ప నేయి తో 3 రోజులు దీపాలు వెలిగిస్తే, జీవితంలో ఆ లక్ష్మీ దేవి కృప కలిగి ఎన్నో మార్పులు తీసుకొని తప్పక వస్తుంది.

## 8. వృశ్చిక రాశి

### (విశాఖ 4 వ పాదం; అనురాధ 1,2,3,4; జ్యేష్ట 1,2,3,4)

లగ్నంలో గురువు బలంగా ఉండి శుభ గ్రహాలు చూస్తుంటే, శ్రీ లక్ష్మీ కటాక్షం లభించాలనే ఈ రాశి వారికి వారి కల నిజం అవుతుంది. ఈ గ్రహ యోగం లేనట్లయితే, వారు వ్యాపారంలో, ఉద్యోగాలలో, జీవితంలో ప్రతి క్షణం చాలా వత్తిడికి గురి అవుతూ ఉంటారు. లగ్నంలో బలంగా ఉన్న శుక్రుని శుభ గ్రహాలు చూస్తుండాలి. 7 వ స్థానంలో శుభ గ్రహాలు స్థితంగా ఉండాలి. ఇటువంటి గ్రహయోగం కలిసి వస్తే, వీరి గృహస్థాశ్రమ జీవితం  శాంతి మయంగా ఉంటుంది. ఈ గ్రహ యోగాలు లేనట్లయితే, బాగా కష్టాలు, కన్నీళ్లు మిగులుతుంటాయి. ఏది ఏమైనా ఈ గ్రహ స్టితులు ఎలా ఉన్నా, దీపావళి వ్రతం తప్పక ఆచరించండి. 3 రోజులు దీక్ష వహించండి. ప్రతి రాత్రీ పండ్లు మాత్రం తిని ఉపవాసం ఉండండి. ఇంట్లో ఎవరు మద్యపానం చేసినా, వ్రతం వృధా అవుతుంది.

అపుడు ఇంట్లో జ్యేష్ఠలక్ష్మి ప్రవేశిస్తుంది. శ్రీ ధన లక్ష్మి ఇక అక్కడ ప్రవేశించలేదు. శ్రీ ధన లక్ష్మికి -3 రోజులు శ్రీ లక్ష్మి హోమం చేస్తే, శ్రీ లక్ష్మి యోగం కలుగుతుంది. 3 రోజులు దీపాలు వెలిగిస్తే, సమస్త జన్మ జన్మల దోషాలు తగ్గుతాయి. మీకున్న దుఃఖాలు తొలగి ఆనందం లభిస్తుంది.

## 9. ధనూ రాశి

**(మూలా 1,2,3,4; పూర్వాషాఢ, 1,2,3,4; ఉత్తరాషాఢ 1 వ పాదం)**

లగ్నం దోష రహితంగా ఉండి, 2, 12 స్థానాల్లో శుభ గ్రహాలుండాలి. అవి కూడా స్థిరమై ఉండాలి. ఇలా ఉంటేనే, ఈ రాశి వారి ఆరోగ్యం బాగుంటుంది. లేనిచో నిరంతరం శరీరాన్ని ఏదో ఒక అనారోగ్యం పీడిస్తుంది. పై శుభ గ్రహాలుంటే, దీర్ఘాయువు కలుగుతుంది. లేనిచో ఆయువు కోసం ప్రతి సంవత్సరం ఆయుష్షు హోమం చేసుకోవాలి. ఎక్కువగా క్రానిక్ హెల్త్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండేందుకు శివ మంత్రాలు, మృత్యుంజయ హీలింగ్ మంత్రాలు ఎక్కువగా జపిస్తూనే ఉండాలి. వైవాహిక జీవితంలో సైతం కొన్ని సమస్యలు ఉన్నవి. ఇది కుజ దోషం వల్ల కలుగుతుంది కొన్ని సందర్భములలో.

పంచమంలో – శుభ గ్రహాలు లేకుంటే, ధనుస్సు రాశి వారికి, సంతానం వలన దుఃఖం అనుభవింపవలసి వస్తుంది. ధన యోగం కోసం, ప్రతి దీపావళికి శ్రీ లక్ష్మి వ్రతం చేసుకోవాలి. 3 దినాలు రాత్రి ఉపవాసం ఉండి పరమ నియమ నిష్ఠ లతో శ్రీ లక్ష్మి దేవి ని పూజిస్తే తప్పక ధన యోగం కలుగుతుంది. ఆయువు కోసం, వైవాహిక జీవిత శాంతి కోసం, దీపాలు 3 దినాలు ఇప్ప నేయితో వెలిగిస్తే, కొంత వరకు దోషాలు తగ్గుతాయి.

## 10. మకర రాశి

**(ఉత్తరాషాఢ: 2,3,4; శ్రవణం 1,2,3,4; ధనిష్ఠ 1,2 పాదాలు)**

1. లగ్నంలో శని బలంగా ఉండాలి. లగ్నాన్ని శుభ గ్రహాలు చూస్తుండాలి. అపుడు వీరు ఆరోగ్యవంతమైన శరీరం తో దీర్ఘాయులై ఉంటారు. శని ఆయుః కారకుడు. కనుక ఈ రాశికి గండాలు తక్కువే. అదే శని నిర్బలంగా ఉంటే, చాలా బలహీనులవుతారు.

2. శుభ గ్రహాలు కేంద్ర త్రికోణంలో, స్థితమై ఉన్నా, బలంగా ఉన్న శనిని, శుభ గ్రహాలు చూస్తున్నా, మకర రాశి వారు అపార ధనవంతులు కీర్తి వంతులు అవుతారు.

3. ఇదే మకర రాశి వారికి కేంద్ర యోగం ఏర్పడితే, ధన హీనులవుతారు.

4. లగ్నంలో శుక్రుడు బలంగా ఉంటే, 5 వ స్థానంలో శుభ గ్రహాలు చూస్తుంటే, వీరికి గొప్ప పేరు తెచ్చే సంతానం కలుగుతుంది. ఈ సంతానం వల్ల, అమిత సుఖం కలుగుతుంది కూడా.

5. చంద్ర గ్రహానికి, దోషం ఉన్నా, పాప గ్రహాలు చూస్తున్నా, ఉత్తమ సంతానం కావాలనే కల నెరవేరదు. వారి కల చెదిరి పోతుంది. ఈ మకర రాశి వారికి ఈ సం. ఏలినాటి శని వలన ధన లక్ష్మి యోగం కొరకు, 3 రాత్రులు ఉపవశించి శ్రీ లక్ష్మి వ్రతం, హోమం చేసుకోవాలి. ఆరోగ్యం కోసం వీరు దీపాలు 3 రోజులు వెలిగించాలి. దీని వలన ఎన్నో శుభాలు జరుగును.

## 11. కుంభ రాశి

**(ధనిష్ఠ 3,4; శతభిషం 1,2,3,4; పూర్వా భాద్రా 1,2,3)**

ధనిష్ఠ, శతబిష పూర్వాభాద్రా నక్షత్రాలు గల కుంభ రాశి వారికి గత జూన్ లోనే ఈ రాశులకు సెప్టెంబరు నెలలో కొంత ప్రతికూలంగా ఉందనీ, నవంబరు డిసంబరు లో గ్రహ స్థితి బాగా లేదని తెలియచేయటం జరిగినది.

1. ఈ రాశి నక్షత్రముల వారికి, లగ్నంలో శని బలంగా ఉండి, శుభ గ్రహాలు లగ్నాన్ని చూస్తూ ఉండాలి. ఈ 'యోగం' వీరికి బలంగా ఉంటే, వీరికి మంచి ఆరోగ్యం, లభించటమే కాక, దీర్ఘాయువు కలుగుతుంది. ఇలా శుభ గ్రహాలు ఈ స్థానంలో ఉండటమే, అందరికీ జరుగదు. చాలా వరకు, అశుభ గ్రహాల కలయిక వల్లనే, ఈ రాశి, నక్షత్రాలకు చాలా వరకు, అనారోగ్యాలు, మరియు తీవ్ర అనారోగ్యాలు, జీవితమంతా దుర్బలత్వంతో మనః శాంతి లేక లోలోపల దుఃఖిస్తూ మదన పడుతుంటారు. తీవ్ర అశాంతి భరించలేక చాలా మదన పడుతుంటారు.

2. బలంగా ఉన్న లగ్నాన్ని, శుభ గ్రహాలు చూస్తుండాలి. కేంద్రం లో గానీ, త్రికోణంలో గానీ శుభ గ్రహాలు స్థితంగా ఉండాలి. ఈ గ్రహ స్థితి చాలా గొప్పది. అలా ఉంటే ఈ రాశి వారికి, ఈ నక్షత్రాల వారికి అపార లక్ష్మీ కటాక్షం కలుగుతుంది. ధనం ఫ్లో మీకు లేదంటే గ్రహాలు సరిగా లేవని అర్ధము. గ్రహ స్థితుల తారు మారు వలన ధనం లేక బాధ పడుతారు. చేతికి వచ్చినా ఎంత మాత్రం నిలబడదు. ఈ తీవ్ర మనః శాంతి లోపించిన పరిస్థితులలో శ్రీ లక్ష్మీ కటాక్షం కోసం ప్రధానమైన దినాలు, ధన్ తేరస్, ధన చతుర్ధసి ధన దివాలి. ఈ 3 దినాలు ధన లక్ష్మీ దేవి దినాలు. లక్ష్మీ కటాక్షం కోరుకునే వారు తప్పక 3 దినాలు వ్రతం ఖూనాలి. ఉపవాసం 3 రాత్రి పూటలు తప్పని సరిగా చేసి, శ్రీ మహా లక్ష్మీ హోమం చేసుకొని, ఆవేదన, దిగులు, అపనిందలు, అవమానాలు తగ్గి, పాప కర్మలు పూర్తిగా నశించాలని, ఎప్పుడూ మీరు, 3 రాత్రులు శ్రీ లక్ష్మీ దేవికి దీపాలు 108, 216, 3 వ రోజు 324 విప్ప నేయి తో దీపాలు వెలిగిస్తే, వారి పుణ్యాలు ఎవరు వర్ణించగలరు? చాలా చాలా దోషాలు ఎమున్నవో అవి తొలగితే కదా దైవానుగ్రహం లభించేది. ఇలాగ శ్రీ లక్ష్మీ దేవికి దీపాలు వెలిగించి సర్వ దోషాలు నివృత్తి పొందండి.

## 12. మీన రాశి

**(పూర్వ భాద్ర – 4 వ పాదం, ఉత్తరా భాద్ర 1,2,3,4; రేవతి 1,2,3,4 పాదాలు)**

ఈ జూన్ లోనే మీకు ఈ విషయం తెలియ చేయబడినది. శారీరక, మానసిక వ్యధ కలిగించు గ్రహములు, మీ వెంటే నడుస్తూన్నవి, ప్రతి రోజూ మీరు శివాభిషేకం, శివ పంచాక్షరి నిత్యం చేసుకోవాలి. మీన రాశిలో పూర్వా భాద్ర, ఉత్తర భాద్రా, రేవతి నక్షత్ర జాతకులకు ఆదాయానికి మించిన ఖర్చులు ఎప్పుడూ ఉంటాయి.

బలమైన శుభ గ్రహాలు, ఎక్కడా, చిన్న దోషం సైతం లేని లగ్నాన్ని వీక్షిస్తుండాలి. లేదా జన్మ లగ్నంలో, శుభ గ్రహాలన్నీ స్థితంగా ఉండాలి. ఈ గ్రహ యోగం ఉంటేనే, మీన రాశి వారికి మంచి ఆరోగ్యం కలుగుతుంది. వీరి జాతకంలో తీవ్ర అనారోగ్యాలు, ప్రాణ గండాలు, ఎన్నో సార్లు దైవ బలంతో తప్పించుకొంటారు. కానీ ఆరోగ్యం బాగుండదు. నిర్ధోషం (దోషం

లేని లగ్నంలో) శుక్రుడు ఉంటే, మీన రాశి పురుషుడికి లేదా స్త్రీ, ఉత్తమ పవిత్ర జీవితం గల స్త్రీ పురుషులు వీరికి భర్తగా లేక భార్యగా లభిస్తారు.

కుజుడు ధనాధిపతి. ఈ కుజ గ్రహాన్ని బలమైన శుభ గ్రహాలు చూడాలి. లేదా లాభ స్థానంలో శుభ గ్రహాలు స్థితంగా ఉండాలి. ఈ గ్రహ యోగం rare గ వస్తుంది. ఒకవేళ అలా వస్తే, ఉత్తరా భాద్రా, పూర్వ భాద్రా, రేవతి నక్షత్రములలో జన్మించిన మీన రాశి వారికి అపారంగా లక్ష్మీ కటాక్షం కలిగి కోటీశ్వరులు అవుతారు. అదే, వీరికి, ఇలా గ్రహ యోగం కలుగనిచో కేంద్ర యోగం ఏర్పడితే, వీరంతా ధన హీనులవుతారు. ఇలాగ ధనం చేతికి అందక, వచ్చినా, అసలు నిలబడక, నిరంతరం తల నొప్పి, ఎదో ఒక తీవ్ర అనారోగ్యం, మానసిక అశాంతి తో అల్లాడి పోతుంటే, మీరు తప్పక శ్రీ లక్ష్మిని మీ ఇంటిలో నిలుపుకొనుటకు శ్రీ దీపావళి ధన లక్ష్మీ వ్రతం 3 రోజులు చేసి, ఉపవాసం ఉండి, 3 రోజులు హోమాలు ఆచరించి శ్రీ లక్ష్మీ దేవి వ్రతం తప్పక చేసుకోండి. దీని వలన, కొంతైనా, ధనం నిలబడుతుంది. ఇంట్లో కలతలు, మీ వంట్లో నలత తగ్గుతుంది. విప్ప నేయి దీపాలు మీకు ఇవి ప్రసాదిస్తాయి. శ్రీ లక్ష్మీ హోమం తప్ప మరేదీ మీకు శ్రీ ధన లక్ష్మీ యోగం ఇవ్వలేదు. ఇది మీకు తెలిసినదే కదా. ఈ దీపావళికి శ్రీ ధనలక్ష్మిని సేవించి తప్పక అందరూ శ్రీ ధన లక్ష్మీ దేవి కరుణా కటాక్షములు పొందెదరు గాక.

హరి ఓం.

ఇది వేద పండితుల సలహా ననుసరించి సమర్పింపబడిన వ్యాసము.

ఇట్లు మీ

శ్రీ మణి ద్వీప సంస్థానము

పెనుశిల క్షేత్రము,

భారత దేశం.